DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 10-05-2026

# విధేయతకు పట్టం....

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కర్నాటి కోటి నియామకం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- రామ కోటేశ్వరరావు నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంతోషం

5







# రోడ్లపై బైక్ స్టంట్లు

తమ పిల్లలపై నిఘా పెట్టాలి, అత్తాపూర్ పోలీసుల సూచన

## ఆరుగురు యువకుల అరెస్ట్

- రేసింగ్‌లతో హల్‌చల్ చేస్తూ భయాన్ని సృష్టిస్తున్న యువకులు
- రెండు ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం

4

రాజేంద్రనగర్ లో బహిరంగ రహదారులపై ప్రమాదకర బైక్ స్టంట్లు చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న ఆరుగురు యువకులను రాజేంద్రనగర్ జోన్ టాస్క్ ఫోర్స్ మరియు అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు,ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం..అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు ప్రధాన రహదారులపై కొందరు యువకులు అధిక వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ వీలీలు, ట్రిపుల్ రైడింగ్, జిగ్‌జాగ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి.

మధిర,మే 08,(డిడి9 వార్త)

## ప్రమాదాలకు నిలయంగా మారుతున్న బోనకల్ చౌరస్తా



- ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?
- రింగు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించండి
- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ డిమాండ్

5



3

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు రాజ్య స్థాపన

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## లాడ్జి యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి

- కొత్తగూడెం IMA ఫంక్షన్ హాలులో జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సు..
- పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

7



# మిత్రత్వానికి నిలువెత్తు నిదర్శనం.. మృత మిత్రుడి

- కుటుంబానికి అండగా నిలిచిన పదవ తరగతి స్నేహితులు



**మంగపేట మే 09డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం పరిధిలోని పొదుమూరు గ్రామం కు చెందిన బద్ది పాపారావు అనే యువకుడు సంవత్సరం క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాద వార్త తెలిసిన అతని పదవ తరగతి స్నేహితులు తమ మిత్రుడి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకుని, రూ.41,500లను అతని కుమార్తె పేరు మీద పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి, ఆ పాస్‌బుక్‌ను అతని భార్యకు అందజేశారు.

మరణించిన స్నేహితుడి కుటుంబానికి భరోసా కల్పిస్తూ, "మిత్రత్వం అంటే కష్టసుఖాల్లో తోడుగా నిలవడం" అనే సందేశాన్ని ఈ స్నేహితులు సమాజానికి చాటిచెప్పారు. వారి ఈ సేవా భావాన్ని గ్రామస్థులు మరియు స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విభూది అమరలింగం, కంకటి శరత్, కోడం నరేష్, ఈసంపల్లి సురేందర్, చల్ల రాంకీ, సాయిని రాము, షేక్ అజ్మత్, సోడే భూపతి, బొమ్మనపోయిన శివకృష్ణ, నరేష్ తదితర స్నేహితులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి

- రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా బైపాస్ రోడ్డు.
- 12.1 కిలోమీటర్ల దూరంతో 82 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం.
- అందరం కలిసి అభివృద్ధికి అడుగులు వేద్దాం.
- గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దపల్లి అభివృద్ధి.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.



**డిడి9వార్త / పెద్దపల్లి మే 10:**

పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ. 82 కోట్లతో నూతనంగా నిర్మించే బైపాస్ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని పార్టీలకు అతీతంగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి రూ. 82 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు చేయడం శుభ సూచకం అని పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి మంత్రుల సహకారంతో చేయడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి లో ఎన్నడు లేని విధంగా బస్సు డిపో, జిల్లా కోర్టు భవనం, డబల్ లైన్ రోడ్ల నిర్మాణాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, సెంట్రల్ లైటింగ్లు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గాన్ని సులభతరం చేసే దిశగా డబల్ రోడ్డులు, దేవాలయాల అభివృద్ధి మరియు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మరియు పెద్దపల్లి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అలాగే అమృత్ పథకం ద్వారా మంచి నీటి ట్యాంకులను నిర్మిస్తూ ప్రజల అవసరాలను తీస్తున్నామని గుర్తు చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు 12 కిలో మీటర్ల మేరకు డబల్ లైన్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు పనులు ప్రారంభించుకోవడం ఆనందదాయకం అని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రజలందరూ సహకరిస్తూ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచు, గ్రామ పాలకవర్గం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు. డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు రాజ్య స్థాపన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట:మే 09 (డి డి 9 వార్త)**

"కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం" అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. ఈ రోజు అశ్వారావుపేట మండలం అచ్చితాపురం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఆయన విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు వారోత్సవాల సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ఈ వారోత్సవాలు వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, మరియు ఎకరాకు రూ.12,000 రైతు భరోసా వంటి పథకాలు రైతన్నకు కొండంత అండగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. దశాబ్దాలుగా వేధిస్తున్న భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి "భూభారతి" పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆయన తెలిపారు. రైతు వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ సేవలను నేరుగా రైతుల ముంగిటకే తీసుకెళ్లడం మరియు సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమని ఆయన అన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా రైతు భరోసా, రుణమాఫీలో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం మరియు రైతు బీమాపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ అధికారులు నేరుగా పొలాల్లోకి వెళ్లి భూసార పరీక్షలు నిర్వహించి, నేల స్వభావాన్ని బట్టి ఎరువుల వాడకం మరియు లాభదాయకమైన పంటల సాగుపై రైతులకు దిశానిర్దేశం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, భూమికి సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ, ఆధునిక యంత్ర పరికరాల







## భూక్య జంపన్న ఆధ్వర్యంలో మల్లంపల్లిలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత పెళ్లిరోజు వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు :**

మల్లంపల్లి మండల కేంద్రంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత గారి పెళ్లిరోజు సందర్భంగా భూక్య జంపన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు లక్ష్మణ్ బాబు శ్రీలత గారు నిండు నూరేళ్లు ఆరోగ్యవంతంగా మరిన్ని పదవులను అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకున్న మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో జేడీ మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ గారు , టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ గారు , మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ గారు , జిల్లా నాయకులు నా రోజు హరినాథ్ గారు , భూక్య దేవేందర్ గారు , అజ్మీరా సోమ్లా గారు , ఆకుల రమేష్ గారు , దొంతురాల రవీందర్ గారు , ఇమ్మడి ప్రవీణ్ గారు , ఇనుముల నారాయణ గారు , ఎం పెళ్లి శంకర్ గారు , జిల్లా యూత్ నాయకులు చోటు మొహమ్మద్ గారు , రాజు గారు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో విద్యా వారోత్సవాలు

- ఈ నెల 11 నుంచి 17 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొనాలి
- మండల విద్యాధికారి శంకర్

**రాజేంద్రనగర్,మే 9 డిడి 9 వార్త**

స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల పరిధిలో ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కే.శంకర్ రాథోడ్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు పాఠశాలల అభివృద్ధి, సాంస్కృతిక ప్రతిభా వికాసం లక్ష్యంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



**వారోత్సవాల కార్యక్రమాలు ఇలా**

మే 11:ఫౌండేషన్ డే,

12 న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు రివిజన్ కార్యక్రమాలు,

13 న నియోజకవర్గ స్థాయిలో పాఠశాల విద్య నిర్వహణపై సర్పంచ్‌ల సదస్సు,14 న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, 15న గ్రంథాలయ నిర్వహణ కార్యక్రమాలు,16 న ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమాలు,

17 న విద్యార్థుల విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మండలంలోని ప్రజాప్రతినిధులు,యువజన సంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంఈఓ శంకర్ కోరారు.



# బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ పాలంపేట పాలకవర్గం

**ములుగు, డీ డీ 9 వార్త :**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశం మేరకు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట పిఏసిఎస్ పాలక మండలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల చంద్రారెడ్డి తొలి సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఈవో సుమన్, పాలక మండలి డైరెక్టర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ మే 9(డిడి 9వార్త ) బ్యూరో**




జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శనివారం మీడియాతో మాట్లాడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. 80 శాతం కోతలు పూర్తైనా ప్రభుత్వం కేవలం 25 శాతం ధాన్యమే కొనుగోలు చేసిందని ఆరోపించారు. భారదన్, లారీలు లేవనే కారణాలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారం రోజులుగా అనేక కొనుగోలు కేంద్రాల్లో ఒక్క కిలో ధాన్యం కూడా ఎత్తుకోలేదని అన్నారు. జనగామ, చేర్యాల మార్కెట్లలో కొనుగోళ్లు నిలిచిపోయాయని తెలిపారు. గతంలో K. చంద్రశేఖర్ రావు ప్రభుత్వ హయాంలో కొనుగోలు వ్యవస్థ సమర్థంగా పనిచేసేదని గుర్తు చేసిన ఆయన, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని లారీలు, గన్నీ బ్యాగులు, మిల్లర్ల సమన్వయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు.

# చొల్లంగి వెంకటేశ్వరరావు (అబ్బులు) గారి పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన... ఉప సర్పంచ్ & బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్

**మణుగూరు. మే 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి, నందమూరి నగర్ ప్రాంతానికి చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి & INTUC కార్మిక సంఘ నాయకులు చొల్లంగి వెంకటేశ్వరరావు (అబ్బులు) గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కీర్తిశేషులుఅయ్యారన్న విషయం తెలుసుకుని వెంటనే వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో

సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, INTUC మణుగూరు ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు, రామ్ సత్యనారాయణ, పాటి వెంకటేశ్వర్లు, ఎఐటియుసి నాయకులు గోపిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ ఎఫ్ సి,కాంట్రాక్టు కార్మికులకు పని భద్రత కల్పించాలి

- **స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలిపించాలి.**
- **కార్మికులకు నిరసనలకు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ.**



**డిడి9వార్త / రామగుండం మే 10:**

అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటేడ్ ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రధాన గేటు ముందు గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్నా కార్మికులకు ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలిసి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు సిపిఐ కమాన్ పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం లు మాట్లాడుతూ కార్మికులకు పని భద్రత కల్పించాలి వలస కార్మికుల ను తొలగించి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా ఫ్యాక్టరీ ప్రారంభానికి అనేక ఆందోళనలు చేసి ప్రారంభించుకుంటే నాన్ లోకల్ అధికారులు కాంట్రాక్టర్లు వలస కార్మికులతో ఫ్యాక్టరీని నడిపిస్తామంటే ఖబర్దార్ యజమానుల్లారా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.వెంటనే వలస కార్మికుల ను తొలగించాలి, స్థానిక యువతకి ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తొలగించిన 7 మంది కార్మికులను వెంటనే ఉద్యోగ అవకాశం కలిపించాలి. కార్మికులకు ఆసుపత్రి సదుపాయం,

"ఇఎస్ఐఇపిఎఫ్", బోనస్, హైట్ అలావెన్స్,డస్ట్ అలావెన్స్ సెఫ్టి పరికరాలు,మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి,పిల్లలు చదువుకోవడానికి ఉచిత విద్య సదుపాయం కలిపించాలి,పని ప్రదేశానికి కార్మికులను తీసుకొని పోవడానికి కన్వినేన్స్ వేకిల్ ఏర్పాటు చేయాలి. పని ప్రదేశం కార్మికులకు రక్షణ సదుపాయాలు, మంచినీటి సదుపాయం కలిపించాలని వారు డిమాండ్ చేసారు. ఆర్ ఎఫ్ సి ల్ లో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నా ఆందోళనకు ఏఐటీయూసీ ఎప్పుడు మద్దూతూ ఉంటుందని కార్మికులకు ఎర్ర జెండా అండగా ఉంటుందని సమస్యలు పరిష్కరించాలంటే ఆడుకుంటే రావు పోరాడి సాదించుకోవాలని అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్, కందుకూరి రాజారత్నం, లు కార్మికులకు

పిలుపు నీంచారు.ఈ కార్యక్రమం లో ఎఐటియుసి నగర సమితి నాయకులు కలికోట సతీష్ కుమార్, మామిడిపల్లి శ్రీనివాస్ షేక్ మసూద్, గౌరీ శ్రీ, బొగే వందన, పిట్టల అమూల్య, సకటం రమ్యశ్రీ లు కార్మికులకు పిలుపునిచ్చారు.

# రోడ్లపై బైక్ స్టంట్లు - ఆరుగురు యువకుల అరెస్ట్

- **అత్తాపూర్-ఆరాంఘర్ రహదారిపై వీలీలు**
- **రేసింగ్‌లతో హల్‌చల్ చేస్తూ భయాన్ని సృష్టిస్తున్న యువకులు**
- **రెండు ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**
- **తమ పిల్లలపై నిఘా పెట్టాలి,అత్తాపూర్ పోలీసుల సూచన**



**రాజేంద్రనగర్,మే 9 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ లో బహిరంగ రహదారులపై ప్రమాదకర బైక్ స్టంట్లు చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న ఆరుగురు యువకులను రాజేంద్రనగర్ జోన్ టాస్క్ ఫోర్స్ మరియు అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు,ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు ప్రధాన రహదారులపై కొందరు యువకులు అధిక వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ వీలీలు, ట్రిపుల్ రైడింగ్,జిగ్‌జాగ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. రాత్రి వేళల్లో రోడ్లపై వాహనాలను రాపిడి చేస్తూ నిప్పురవ్వలు వచ్చేలా స్టంట్లు చేస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు దాడులు నిర్వహించి సయ్యద్ షాహెద్ (19),షేక్ నసీర్ హుస్సేన్ (19),షేక్ జునైద్ (18), మొహమ్మద్ బిన్ ఇసా(17), అబ్దుల్ సమద్(20), మొహమ్మద్ అర్బాజ్ హుస్సేన్ ఖాన్(22)లను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నలుగురిపై గతంలో బహదూర్‌పురా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇదే తరహా కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.మరో నిందితుడు అర్బాజ్ హుస్సేన్ ఖాన్‌పై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు కూడా నమోదై ఉందని తెలిపారు.

నిందితుల వద్ద నుంచి మైస్ట్రో డీలక్స్ స్కూటీ,డియో స్కూటీతో పాటు 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసిన ఆస్తుల విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.ఇలాంటి ప్రమాదకర స్టంట్లు యువత ప్రాణాలతో పాటు ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారుతున్నాయని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని సూచించారు. రహదారులపై బైక్ స్టంట్లు లేదా ప్రమాదకర డ్రైవింగ్ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన డీసీపీ వైభవ్ గైక్వాడ్,రాజేంద్రనగర్ టాస్క్ ఫోర్స్,అత్తాపూర్ పోలీసు సిబ్బందిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మోడీ సభ విజయవంతానికి జనగామ బీజేపీ సన్నాహక సమావేశం

**జనగామ (డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో, ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం లక్ష్యంగా కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) పాల్గొని సభ ఏర్పాట్లు, ప్రజల సమీకరణ, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# యువత మత్తు వదిలి మైదానానికి రావాలి

- క్రీడల్లో గెలుపోటములు సహజం.
- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు అభినందనీయం.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 10:**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 25 రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారం రోజున ఫైనల్ కు చేరుకున్న సందర్భంగా కాసేపు ఇరుజట్టులు ఆడిన క్రీడను వీక్షించి ఆటలో గెలుపొందిన సుల్తానా బాద్ మండలం గట్టేపల్లి గ్రామ జట్టుకు మొదటి బహుమతి కింద రూ. 50 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీలను ప్రదానం చేసి అనంతరం ఫైనల్ క్రికెట్ పోటీల్లో ఓటమి చెందిన పెద్దపల్లి పట్టణం 9 వ వార్డు జట్టుకు రన్నర్ అప్ క్రింద రూ. 25 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీలను యూత్ కాంగ్రెస్ నాయకులతో మరియు స్థానిక నాయకులతో కలిసి అందించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం యూత్ కాంగ్రెస్ క్రికెట్ పోటీలలో తమ తమ గొప్ప క్రీడా కళలను కనబరిచిన ఉత్తమ క్రీడాకారులకు పలు ట్రోఫీలను అందించిన ఎమ్మెల్యే ,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..యువత మత్తును వదిలి మైదానానికి రావాలనే సదుద్దేశంతో యూత్ కాంగ్రెస్ నాయకులు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారు పొంగిపోకుండా ఓటమి చెందిన వారి కుంగిపోకుండా ఉండాలని సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత 25 రోజుల నుండి యూత్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడని తాను క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపుతారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యకులు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారుతున్న బోనకల్ చౌరస్తా

- ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?
- రింగు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించండి
- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ డిమాండ్



**బోనకల్,మే09,(డీడీ9 వార్త):**
బోనకల్ గ్రామంలో ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్న ప్రధాన చౌరస్తాలో వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేయాలని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం బోనకల్ గ్రామ నివాసి నిమ్మతోట సొందు బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి స్టేట్ బ్యాంకు వైపు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన డీసీఎం వాహనం అతను ప్రయాణిస్తున్న టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టింది .ఈ ప్రమాదంలో సొందుకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు.ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బోనకల్ ప్రధాన చౌరస్తాలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్నప్పటికీ రోడ్డు భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని మండిపడుతున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, ఒక పక్క ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మొద్దునిద్ర వీడటం లేదని మండిపడ్డారు,ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలు కూడా ప్రమాదకరంగా మారిన ఈ చౌరస్తాలో శాశ్వత పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## విధేయతకు పట్టం.... మండల కాంగ్రెస్ పార్టీ

# అధ్యక్షుడిగా కర్నాటి కోటి నియామకం

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- రామ కోటేశ్వరరావు నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంతోషం



**బోనకల్,మే09,(డీడీ9 వార్త):**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా,మే 2026 మొదటి వారంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ లు నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండల వాసి,రాయన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నమ్మిన బంటు, ఆత్మా కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ కర్నాటి రామ కోటేశ్వర రావుని నియమిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు.రామ కోటేశ్వరరావు మొదటినుంచి పార్టీ పట్ల విధేయత,

అంకిత భావం , క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ వాదిగా,భట్టి విక్రమార్క అనుచరుడిగా పేరు గావించారు,రామకోటేశ్వరావుని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భట్టి విక్రమార్క నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ విధేయుడికి దక్కిన గుర్తింపుగా కార్యకర్తలు భావిస్తున్నారు.రామ కోటేశ్వరరావు నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ నియామకంపై నూతన అధ్యక్షుడు కర్నాటి రామ కోటేశ్వరరావు మాట్లాడుతు, సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి,జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, కార్యకర్తలు,నాయకులు కలిసికట్టుగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.



# ఇబ్రహీంపూర్ గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య హనుమాన్ మాల ధారణ మహా యజ్ఞ కార్యక్రమం

**జనగామ మే 9 (డిడి 9వార్త )**
**బ్యూరో**

రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి భజనలు, మంగళహారతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు.

అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింత నరేష్, హనుమాన్ మాల ధారణ స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక సమ్మర్ క్యాంపు

**బోనకల్,మే09,(డీడీ9 వార్త):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యాశాఖలో విద్యా వారోత్సవల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు.మే 11 నుంచి మే 25 వరకు జరిగే విద్యావారోత్సవల్లో భగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ముష్టికుంట్లలో జరిగే సమ్మర్ క్యాంపుకు మండల పరిధిలోని అన్ని హైస్కూల్లో ఆరు నుంచి తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులు హాజరు కావచ్చునని ఆయన తెలిపారు.ఈ క్యాంపులో యోగా,ధ్యానం,సంగీతం,నృత్యం, డ్రాయింగ్,కథలు చెప్పడం,చెస్,ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ విద్య,స్పోకెన్ ఇంగ్లీష్ మొదలైన అంశాలను నేర్పునున్నట్లు పుల్లయ్య తెలిపారు. క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం/ స్నాక్స్ అందిస్తామన్నారు . క్యాంపు పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ తల్లి దండ్రుల యొక్క సమ్మతి పత్రం సమర్పించాలన్నారు. మే 11వ తేదీన 9 గంటలకు క్యాంపు ప్రారంభిస్తామని అర్హులైన విద్యార్థులందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.



# బీసీ కుల గణనపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి: తాటికొండ విక్రమ్ గౌడ్

**హైదరాబాద్, మే 9 (డీడీ9 వార్త):**

బీసీ జనగణనలో కుల గణనను తప్పనిసరిగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ బీసీ శాఖ సలహాదారుడు వి. హనుమంతరావు చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ పూర్తి మద్దతు ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శీనన్నతో కలిసి ఆయన అంబర్‌పేట్‌లోని వి. హనుమంతరావు నివాసానికి వెళ్లి సంఘీభావం తెలిపారు.




ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో బీసీ కుటుంబాల పూర్తి వివరాలు నమోదు చేసి, కుల గణనను పారదర్శకంగా చేపట్టడం సామాజిక న్యాయం కోసం అత్యంత అవసరమని పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటే కుల గణన తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు.

రేపు హైదరాబాద్‌కు రానున్న ప్రధానమంత్రి Narendra Modi బీసీ సమాజానికి సంబంధించిన కీలక అంశాలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానికి బీసీ సమాజం తరఫున పలు ప్రశ్నలు సంధించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే జనగణనలో బీసీ కుల గణన ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. అలాగే 2026 నుంచి అమలుకానున్న డిలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తారా అని అడిగారు. మున్సిపల్, జిల్లా పరిషత్ వంటి స్థానిక సంస్థల్లో బీసీలకు పూర్తి స్థాయి రిజర్వేషన్లు ఎందుకు అమలు కావడం లేదని, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎప్పుడు తొలగిస్తారని కూడా నిలదీశారు. గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో బీసీలకు ఎంత మేర అవకాశాలు కల్పించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. రూ.80 లక్షల కోట్లకు పైగా బ్యాంకు రుణాల్లో బీసీల వాటా ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మాదిరిగా బీసీలకు ప్రత్యేక ఆర్థిక, విద్యా ప్రాధాన్యత ఎందుకు ఇవ్వడం లేదని, పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందని విమర్శించారు. దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని విక్రమ్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు నిజమైన సామాజిక న్యాయం జరగాలంటే కుల గణనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం నిర్వహించిన ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు..

**మణుగూరు. మే 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. వ్యవసాయ, పాల ఉత్పత్తుల అవసరాల కోసం పశువులను రవాణా చేయాలంటే వెటర్నరీ శాఖ అనుమతి, పంచాయతీ కార్యదర్శి నుంచి రహదారి పత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వాహనాల్లో పశువులకు సరిపడా స్థలం, గాలి, వెలుతురు, ఆహారం ఉండేలా ఫిట్నెస్ కలిగిన వాహనాల్లోనే రవాణా చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్, వెటర్నరీ వైద్యులు ఉజ్వల, వాసంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టి బి జి కె యస్ చొరవ తో కమ్యూనిటీ హాల్ లో ఏ.సి ల మరమ్మతులు..

- **స్పందించిన సంబంధిత అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు. మే 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా కమ్యూనిటీ హాల్ నందు ఉన్న ఏ సి లను ఎప్పటికప్పుడు మెయింటెనెన్స్ చేయకపోతే మోటార్లు దెబ్బతిని సంస్థ ప్రతిష్ఠ, అర్థిక పరిస్థితి పై ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, కార్మిక సంక్షేమం దృష్ట్యా మరమ్మతులకు గురైన ఏ సి ల పై దృష్టి సారించాలని మణుగూరు టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై సంబంధిత అధికారులు స్పందించి శనివారం నాడు మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయడం సంతోషకరమైన అంశం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. హాల్ లో ఉన్న ఏ.సి, స్టేజి పక్కన ఉన్న ఏ సి తో పాటు వధువు, వరుడు ల ప్రత్యేక గదులలో ఉన్న ఏ సి లు కూడా.మరమ్మతుల అనంతరం వాడకం లోకి వచ్చాయని సీలింగ్ ఫ్యాన్ లు కూడా పని చేయడం ప్రారంభించాయని ఆయన తెలియచేశారు.

యాజమాన్యం చేపట్టిన ఈ చర్యల వల్ల శుభ కార్యక్రమాలు చేసుకునే వారంతా ఎంతో సంతోషిస్తారని సంస్థ పని తీరు పై మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలియచేశారు.

ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ ఖరీదైన ఈ రోజుల్లో అతి తక్కువ ఖర్చు కె కార్మిక సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కమ్యూనిటీ హాల్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచుతున్నందున దానిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఉండాలని లేకపోతే కార్మికులతో పాటు సంస్థ నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.







## శనివారం నాడు పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న

# సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు..

- **నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలను తెలిపిన PACS చైర్మన్.**

**మణుగూరు. మే 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మరియు మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు శనివారం నాడు పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలను తెలియచేశారు.మండలం లోని చెరువు ముందు సింగారం గ్రామం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండం శ్రావణ్ కుమార్ తమ్ముడు రవివర్మ వివాహం సందర్భంగా హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదే గ్రామ పంచాయతీ లోని విప్పల సింగారం గ్రామానికి చెందిన కొర్సా ఆదిలక్ష్మి శ్రీను దంపతుల కుమారుడు సంజీవరావు భవానీ ల వివాహం సందర్భంగా హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం మండలం లోని రామానుజవరం గ్రామంలో RMP డాక్టర్ తోకల వెంకటేశ్వరరావు కుమార్తె వివాహం సందర్భంగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో టిబిజికెఎస్ నాయకులు ముని గెల నాగేశ్వరరావు మేనల్లుడు అయిన వెంకటేశ్వర్లు కుమారుడు సాయి కిరణ్ బాల సరస్వతి ల వివాహం సందర్భంగా హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియచేశారు.వీరందరూ మూడు ముళ్ల బంధంతో ఒక్కటవుతున్న ఈ శుభ సందర్భంలో.. ఆ భగవంతుడు వీళ్ళందరినీ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించేలా ఆశీర్వదించమని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణుగూరు టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, ఆవుల నరసింహారావు,వనమాల రాంబాబు, సొసైటీ డైరెక్టర్ గుమ్మల రాంబాబు,మునిగెల శ్రీను, వేల్పుల సురేష్,వద్లూరి రాంబాబు, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుడి వంశీధర్ రెడ్డి

**జనగామ మే 9( డిడి 9 వార్త) బ్యూరో**

హైదరాబాద్ గండి చెర్వు సమీపంలోని నిధి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వివాహ వేడుకకు జనగామ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ , మాజీ జడ్పీటీసీ శ్రీ గుడి వంశీధర్ రెడ్డి హాజరయ్యారు. లింగాల ఘనపురం మండలం బండ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు శ్రీ పోరెడ్డి మల్లారెడ్డి కుమార్తె దీప్తి రెడ్డి వివాహ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివకుమార్‌తో పాటు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## జిల్లాలో లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు

# నిబంధనలను కచ్చితంగా పాటించాలి

- **కొత్తగూడెం IMA ఫంక్షన్ హాలులో జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సు..**
- **పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**మణుగూరు. మే 9 (డి డి 9వార్త)**

జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో, నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు.లాడ్జిల యాజమాన్యాలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలుప్రతి అతిధి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఎదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ & డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి. లాడ్జిలో చేరే వారి పేరు,పూర్తి చిరునామా ,ఫోన్ నంబర్,వచ్చిన సమయం మరియు వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి. గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు.రిసెప్షన్ వద్ద వారి వివరములు,ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత వంపాలి. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే,వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా (FormC) రూపంలో పోలీసులకు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము,గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి. ఎంట్రన్స్,రిసెప్షన్ మరియు కారిడార్,బయటవైపు రోడ్డు కనిపించే విధంగా,రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న CCTV కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి. అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి.అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా,లాడ్జి గదుల్లో మద్యం సేవించడం, జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా. అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ మరియు SHO నంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి.పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి. ఫైర్ సేఫ్టీ ని



బంధనలు పాటించాలి, మరియు మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి.రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటుచేసుకోవాలి.ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి. సిబ్బంది యొక్క వివరములు,వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే,వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలని,వారి వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి అని పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే,చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుందని ఆయన తెలిపారు.

# నీటి సమస్యపై వాక్ ఫర్ వాటర్

- **మణికొండ– నెక్కొంపూర్‌లో భూగర్భ జలాల తగ్గుదలపై నిరసన ర్యాలీ**
- **మే 17న శాంతియుత ర్యాలీ**

**రాజేంద్రనగర్,మే 9 డిడి 9 వార్త**

మణికొండ నెక్కొంపూర్ మున్సిపల్ డివిజన్లలో భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గిపోవడం,జలమండలి ద్వారా తాగునీటి సరఫరాలో తీవ్ర కొరత ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'వాక్ ఫర్ వాటర్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేతలు ప్రకటించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ

ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి నాయకత్వంలో ఈ శాంతియుత ర్యాలీ మే 17, 2026 ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు నెక్కొంపూర్ చింత చెట్టు బటర్‌ఫ్లై కూడలి నుండి మర్రిచెట్టు కూడలి వద్ద ఉన్న జలమండలి కార్యాలయం వరకు జరగనుందని తెలిపారు.

నీరు మన దైనందిన జీవితానికి అత్యంత అవసరమని,నీరు లేకుండా జీవనం అసాధ్యమని



నాయకులు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు,ముఖ్యంగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గొంతును వినిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ,ఉపేంద్రనాథ్ రెడ్డి గుట్టమీది నరేందర్,ధనరాజ్,

మణికొండ,నెక్కొంపూర్ డివిజన్ల సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,యువజన నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల సమ్మర్ ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభం

- **విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,ఎంఈఓ నిరంజన్ పిలుపు**
- **మే 11 నుంచి 25 వరకు గండిపేటలో ప్రత్యేక తరగతులు**



**రాజేంద్రనగర్,మే 9 డిడి 9 వార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల సమ్మర్ ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గండిపేట మండల విద్యాధికారి నిరంజన్ తెలిపారు.

గండిపేట మండలంలోని పీఎం ఎస్ హెచ్ఆర్ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణికొండలో ఈ శిబిరం మే 11 నుంచి 25 వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశించే విద్యార్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిబిరంలో క్రీడలు, చిత్రలేఖనం ,సంగీతం, నృత్యం,యోగా,ఆరోగ్య విద్య,సృజనాత్మక క్రాఫ్ట్స్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు అల్పాహారం కూడా అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ నిరంజన్ కోరారు.

# చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కన్నెబోయిన గోపి

**చింతకాని,మే09,(డీడీ9 వార్త):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా,మే 2026 మొదటి వారంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ లు నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నమ్మినబంటు కన్నెబోయిన గోపి నియమిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు.రామ గోపీ మొదటినుంచి పార్టీ పట్ల విధేయత,

అంకితభావం,క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ వాదిగా,భట్టి విక్రమార్క అనుచరుడిగా పేరు గావించారు, గోపీ ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భట్టి విక్రమార్క నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ విధేయుడికి దక్కిన గుర్తింపుగా కార్యకర్తలు భావిస్తున్నారు

మీ సమర్థవంతమైన నాయకత్వంలో చింతకాని మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో గోపీ ముందుండి పార్టీని విజయపథంలో నడిపించాలని, ప్రజల పక్షాన నిలబడి మరిన్ని విజయాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

